ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 03.03.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు గుజరాత్ లో జాతీయ వన్యప్రాణి బోర్డ్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.
2. పాడి రంగంలో సుస్థిరమైన పెరుగుదల పైన సహకార మంత్రిత్వ శాఖ ఈ రోజు నుంచి ఒక సదస్సు నిర్వహించనుంది.
3. స్టాక్ మార్కెట్ కుంభకోణం నియంత్రణకు సంబంధించిన ఉల్లంఘనల విషయంలో సెక్యూరిటీస్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా – సెబీ ఉన్నతాధికారులు పలువురి పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ముంబై ప్రత్యేక కోర్టు ఆదేశించింది.
4. ఐసీసీ పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ పోటీలో నిన్న దుబాయ్ లో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్ లో భారత్, 44 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ను ఓడించింది. రేపు జరిగే సెమీ ఫైనల్ లో ఆస్ట్రేలియాతో తలపడుతుంది.

---------------------

**PM – GUJARAT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు గుజరాత్ లోని జునాగడ్ లో సాసన్ గిర్ లో జాతీయ వన్యప్రాణి బోర్డు సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. సైనిక దళాల ప్రధానాధికారితో సహా 47 మంది సభ్యులు ఉన్న ఈ బోర్డులో వివిధ రాష్ట్రాలకు

చెందిన ప్రతినిధులు వన్యప్రాణి సంరక్షణ క్షేత్రంలో పనిచేస్తున్న వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్లు వివిధ రాష్ట్రాల అటవీ పర్యావరణ కార్యదర్శులు ఉన్నారు. అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణి సంరక్షణ, పరిరక్షణ అభివృద్ధి కోసం పనిచేసే ఈ బోర్డుకు ప్రధానమంత్రి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. సమావేశం అనంతరం నరేంద్ర మోదీ శాసనసభలో మహిళా అటవీ సిబ్బందితో ముచ్చటిస్తారు. అనంతరం గిర్ జాతీయ అభయారణ్యంలో లయన్ సఫారీలో పాల్గొంటారు. నిన్న సోమనాథ్ ఆలయాన్ని సందర్శించిన నరేంద్ర మోదీ పూజలు చేశారు. నిన్న సాయంత్రం సోమ్నాథ్ ట్రస్ట్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. శనివారం నుంచి నరేంద్ర మోదీ గుజరాత్ లో మూడు రోజుల పాటు పర్యటిస్తున్నారు.

**NSD**

--------------------

**GOYAL-US VISIT**

వాణిజ్య పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ ఈరోజు నుంచి వాషింగ్టన్ లో పర్యటిస్తారు. భారత్, అమెరికాల మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభం కానున్న తరుణంలో పియూష్ గోయల్ పర్యటన జరుగుతోంది.

అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీ సన్ గ్రీర్ తోనూ అమెరికా వాణిజ్యమంత్రి హోవార్డ్ లుటీనిక్ తోను ఆయన చర్చలు జరుపుతారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోద అమెరికా సందర్శించినప్పుడు భారత్, అమెరికా దేశాలు 2030 నాటికి తమ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేసి 500 బిలియన్ అమెరికా డాలర్లకు పెంచాలని నిర్ణయించారు. 2025 సంవత్సరానికి పరస్పర ప్రయోజనకరమైన బహుళ రంగా

ద్వైపాక్షిక వాణిజ్యం పై మొదటి విడత ఒప్పందాన్ని ఖరారు చేయాలని కూడా నిర్ణయించారు.

**NSD**

--------------------

**VICE PRESIDENT-KERALA VISIT**

వికసిత్ భారత్ అనేది ఇకపై ఒక కల కాదని ఇది మన లక్ష్యమని దేశ యువజనులు ఈ లక్ష్యసాధనలో కీలకమైన పాత్ర నిర్వర్తిస్తారని ఉపరాష్ట్రపతి జగదీప్ అన్నారు. తిరువనంతపురంలో భారతీయ విచార కేంద్రం నిర్వహించిన నాలుగవ పి పరమేశ్వరన్ స్మార్కోపన్యాసంలో మాట్లాడుతూ ఆయన మనదేశంలో జరుగుతున్న అనేక విషయాలు ప్రపంచవ్యాప్తంగా మనకు గర్వకారణమవుతున్నాయని అన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛను అనుభవిస్తూనే మనము ఆలోచనలు పంచుకునేందుకు సంభాషణలకు చోటు ఇవ్వాలని సిద్ధాంతపరమైన చర్చలు మేధో మథనం ద్వారా మన ఆలోచన ధోరణి ఏర్పడాలి కానీ హింస ద్వారా కాదని ఆయన చెప్పారు. నూతన పరిష్కారాలు, పరిశోధన దేశాభివృద్ధికి దోహదం చేయాలని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కందిలో హైదరాబాద్ ఐఐటిని నిన్న సందర్శించిన ఉపరాష్ట్రపతి – అధ్యాపకులు, విద్యార్థులతో సాంకేతిక విద్యారంగంలో ప్రగతి గురించి చర్చించారు.

**------------- బైట్ ఉప రాష్ట్రపతి -----------**

సృజనాత్మకత, పరిశోధనకు సంబంధించిన వివిధ అంశాలపై నిశితంగా చర్చించిన ధన్కడ్... అనేక భాషలు, భిన్నమైన సంస్కృతులతో కూడుకున్న భారత్

చారిత్రాత్మకంగా మేధో సంబంధమైన కార్యకలాపాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిందని అన్నారు. ఐఐటిల శాస్త్రీయ పరిశోధన ఫలితంగా 20 కోట్ల మంది రైతులు తమ బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా ఆర్థిక సహాయం అందుకుంటున్నారని ఆయన చెప్పారు.

**NSD**

--------------------

**J&K BUDGET SESSION**

జమ్మూ కాశ్మీర్ శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ప్రారంభమై నెలరోజుల పాటు సాగుతాయి. జమ్మూ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సింహ్ ప్రసంగంతో ఈ సమావేశం ప్రారంభమవుతుంది. ఉమర్ అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం గత ఏడాది అక్టోబర్ లో బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇది తొలి సమావేశం.. చివరి బడ్జెట్ సమావేశం 2018లో టిడిపి బిజెపి ప్రభుత్వం నిర్వహించింది. ముఖ్యమంత్రి ఉమర్ అబ్దుల్లా ఆర్థిక శాఖ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. ఈనెల 7వ తేదీన బడ్జెట్ ను సమర్పిస్తారు.

**NSD**

--------------------

## Delhi Assembly

ఢిల్లీ శాసనసభ ఈరోజు ప్రజా ఆరోగ్య మౌలిక సదుపాయాలు నిర్వహణ ఆరోగ్య సేవలకు సంబంధించిన కాగ్ నివేదికపై చర్చను పునః ప్రారంభిస్తుంది. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా ఫిబ్రవరి 28వ తేదీన ఈ నివేదికను సభకు సమర్పించారు. 2016 – 17, 2021-22 సంవత్సరాల మధ్య కాలానికి సమర్పించిన ఈ నివేదిక లో కోవిడ్ కాలంలో నిధులను సక్రమంగా వినియోగించుకోలేదని

ప్రాజెక్టుల నిర్వహణలో జాప్యం జరిగిందని నగర ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 788 కోట్ల రూపాయలు కేంద్రం నుంచి అందుకోగా కేవలం 543 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసిందని కూడా కాగ్ నివేదిక పేర్కొంది.

**NSD**

--------------------

**SHAH-DAIRY WORKSHOP**

పాడి రంగంలో సుస్థిరమైన పెరుగుదల వలయ అర్థ వ్యవస్థ పై ఒక సదస్సును కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు. సహకార మంత్రిత్వ శాఖ పశుసంవర్ధన పాడి మత్స్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో సుస్థిరమైన పాడి పరిశ్రమను పోషిస్తూనే పర్యావరణ బాధ్యతతో కూడుకున్న ఆర్థిక పెరుగుదల సాధించడం పై చర్చలు జరుపుతారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల్లో బయోగ్యాస్ కర్మాగారాల ఏర్పాటుకు సంబంధించి అవగాహన పత్రాలపై సంతకం చేస్తారు. పాడి పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలను బయో గ్యాస్ కింద మార్పు చేయడం సేంద్రియ ఎరువులు మొదలైన అంశాలపై కూడా సాంకేతిక చర్చలు జరుగుతాయి. జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి బోర్డు పాడి పరిశ్రమ భౌగోళిక సంస్థలకు చెందిన నిపుణులు పాడి పరిశ్రమలో వలయ పద్ధతులు ఆర్థిక నిధుల సమీకరణ మొదలైన అంశాలపై చర్చిస్తారు.

**NSD**

--------------------

**MUMBAI-SEBI**

స్టాక్ మార్కెట్ కుంభకోణం నియంత్రణకు సంబంధించిన ఉల్లంఘనలకు గాను సెక్యూరిటీస్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ మాజీ అధ్యక్షురాలు మాధవి పూరీతో సహా అనేకమంది ఉన్నతాధికారులపై ముంబైలోని ప్రత్యేక కోర్టు ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించింది. ప్రత్యేక న్యాయమూర్తి ఎస్ ఈ బంగారు తానే కి చెందిన పాత్రికేయుడు సపన్ శ్రీవాత్సవాలు చేసిన పిటిషన్ పై ఈ ఆదేశాలు జారి చేశారు. తను స్వయంగా పర్యవేక్షిస్తానని ఈ కేసుకు సంబంధించి ఒక హోదా నివేదిక సమర్పించాలని కూడా కోర్టు ఆదర్శించింది. సిటీ అధికారులు మార్కెట్లో లోపాయికారీ వ్యవహారాలకు వీలు కల్పించాలని కార్పొరేట్ మోసాలకు అవకాశం కల్పించి అవసరమైన నిబంధనలకు కట్టుబడని కంపెనీలను లిస్టింగ్ చేసేలా అనుమతించాలని ఫిర్యాదులో ఆరోపించారు. ఆర్థికపరమైన అవకతవకలను నివారించే బాధ్యత ఉన్న సెబీ తన విధి నిర్వహణలో విఫలమైందని లిస్టింగ్ అనంతరం ప్రజాధనాన్ని దుర్వినియోగపరచడంలో పాత్ర ఉందని కూడా పిటిషన్ లో పేర్కొన్నారు.

**NSD**

--------------------

**NHRC-MEA PROGRAMME**

జాతీయ మానవ హక్కుల కమిషన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో కలిసి భారత సాంకేతిక ఆర్థిక సహకార సామర్థ్యాల పెంపు కార్యక్రమాన్ని న్యూఢిల్లీలో నిర్వహించనుంది. ఆరు రోజుల ఈ కార్యక్రమంలో మానవహక్కులపై అభివృద్ధి చెందుతున్న దేశాల జాతీయ మానవ హక్కుల సంస్థల ఉన్నతాధికారులకు ఆరు రోజులపాటు శిక్షణ ఇస్తారు. ఈరోజు నుంచి జరిగే ఈ కార్యక్రమంలో మానవ హక్కులకు సంబంధించిన వివిధ కోణాలు అంతర్జాతీయ దృక్పథాల గురించి

చర్చలు జరిపి జాతీయ మానవ హక్కుల కమిషన్ తన అనుభవాలను పంచుకునేందుకు వేదిక కల్పిస్తారు అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య మానవ హక్కుల రక్షణ కోసం సహకారాన్ని పెంచడం నెట్వర్కింగ్ పెంపొందించడం సమగ్ర సామర్థ్యల పెంపు అంశాలపై ఈ సదస్సులో చర్చలు జరుగుతాయి జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షుడు జస్టిస్ వి రామ సుబ్రహ్మణ్యం ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు అభివృద్ధి చెందుతున్న 14 దేశాలకు చెందిన 47 మంది మానవ హక్కుల ఉన్నతాధికారులు సదస్సుకి హాజరవుతారు.

**NSD**

--------------------

**REV INDIA POVERTY**

గత దశాబ్ద కాలంలో భారత్ లో పేదరికం చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గిందని కొత్తగా ప్రచురితమైన ఒక అధ్యయన పత్రం వెల్లడించింది. సుర్జీత్ ఎస్ భల్ల, కరణ్ భాసిన్ అనే ఆర్థిక శాస్త్రవేత్తలు ప్రచురించిన ఈ పత్రంలో 2022-23 నుంచి 2023-24 సంవత్సరాల మధ్య గృహ వ్యయం గణాంకాలను విశ్లేషించారు. దేశంలో పేదరికం స్థాయి గణనీయంగా తగ్గిందని తీవ్రమైన పేదరికం కూడా అతి తక్కువ స్థాయికి చేరుకుందని ఈ పత్రంలో పేర్కొన్నారు.

**NSD**

--------------------

**CHAMPIONS TROPHY**

ఐసీసీ పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ పోటీలో నిన్న దుబాయ్ లో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్ లో భారత్, న్యూజిలాండ్ ను 44 పరుగుల తేడాతో ఓడించింది. టాస్ గెలిచిన న్యూజిలాండ్ జట్టు ముందు బౌలింగ్ ఎంచుకోగా భారత

జట్టు 9 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది. బదులుగా న్యూ జీ ల్యాండ్ 45.3 ఓవర్లలో 205 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ రెండు జట్లు గ్రూప్ నుంచి ఇప్పటికే సెమీఫైనల్ లో స్థానం సంపాదించుకున్నా . దీనితో భారత జట్టు ఈ గ్రూప్ లో ఆడిన అన్ని మ్యాచ్ లు గెలుచుకుని పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. దుబాయ్ లో రేపు జరిగే సెమీ ఫైనల్ లో భారత్ ఆస్ట్రేలియాతో తలపడగా, లాహోర్ లో బుధవారం నాడు జరిగే మరో సెమీ ఫైనల్ లో New Zealand Group B విజేత South Africaతో ఆడుతుంది.

**NSD**

--------------------

**SHUKLA :: HK MP-I 03.03.2025**

**PM - GUJARAT**

Prime Minister Narendra Modi will chair a meeting of the National Board for Wildlife (NBWL) at Sasan Gir in Junagadh district of Gujarat on the occasion of World Wildlife Day today. The NBWL has 47 members, including the Chief of Army Staff, members from different states, representatives from NGOs working in this field, chief wildlife wardens and secretaries from various states. This board works for the promotion of conservation and development of wildlife and forests with Prime Minister as its chair person. After the meeting, Mr Modi will also interact with some women forest staffers at Sasan. In the morning, Prime Minister will go on a lion safari in Gir National Park. Yesterday, Mr Modi visited Vantara animal rescue centre in Jamnagar. He also visited Somnath temple and offered prayers to Somnath Mahadev. The Prime Minister also chaired a meeting of Somnath Trust late in the evening.

Mr Modi is on a 3-day visit to Gujarat beginning Saturday.

**APARNA KHUNT/AHMEDABAD/MAIL/0528**

**SHUKLA MP-I 03.03.2025**

**J&K BUDGET SESSION**

The month-long budget session of Jammu and Kashmir Assembly will begin today with the address of Lieutenant Governor Manoj Sinha in Jammu. This will be the first budget of Chief Minister Omar Abdullah led National Conference government after assuming power in October last year. The last budget session took place during the PDP-BJP government in the erstwhile state of Jammu and Kashmir in 2018. Chief Minister Omar Abdullah, who holds the Finance portfolio, will present the budget on March 7.

**CB/NET/0416**

**SHUKLA MP-II**
**03.03.2025**
**CHAMPIONS TROPHY**

In the ICC Champions Trophy, India defeated New Zealand by 44 runs in their final league match in Dubai last night, setting up a semifinal clash with Australia. After being invited to bat first, India posted 249 for 9, with Shreyas Iyer scoring a crucial 79 and Hardik Pandya adding a late 45. New Zealand's pace bowler Matt Henry was the standout performer with the ball, claiming 5 wickets. In response, the Kiwis were bowled out for 205 in 45.3 overs, with Kane Williamson top-scoring with 81 runs. For India, Chakravarthy impressed with his first ODI five-wicket haul, earning him the Player of the Match award.

With this win, India topped Group A after winning all three of their group-stage matches. They will face Australia in the first semifinal in Dubai tomorrow. Meanwhile, New Zealand will take on Group B winners South Africa in Lahore on Wednesday.

**SUDHIR/NET/0600**

**SHUKLA MP-I 03.03.2025**
**GOYAL-US VISIT**

With India and the US gearing up to start negotiations for a proposed bilateral trade agreement, Commerce and Industry Minister Piyush Goyal's Washington visit will begin today. Mr Goyal is likely to hold talks with US Trade Representative (USTR) Jamieson Greer and US Commerce Secretary

Howard Lutnick. During the recent visit of Prime Minister Narendra Modi to Washington, India and the US announced their commitment to more than double the two-way commerce to 500 billion US Dollars by 2030 and negotiate the first tranche of a mutually beneficial, multi-sector Bilateral Trade Agreement (BTA) by fall of 2025. Last month, Mr Goyal stated that India and the US are committed to increasing bilateral trade to 500 billion US Dollars and negotiating a "strong" trade agreement within the next 6-8 months.

**CB/NET/0421**

**SHUKLA MP-I**
**03.03.2025**
**SHAH-DAIRY WORKSHOP**

Union Home and Cooperation Minister Amit Shah will inaugurate the workshop on sustainability and circularity in dairy sector in New Delhi today. The workshop will focus on policies and initiatives of Ministry of Cooperation and the Ministry of Animal Husbandry, Dairying and fisheries aimed at promoting sustainable dairy farming while ensuring economic growth with environmental responsibility. The workshop will witness signing of Memorandums of Understanding (MoUs) for the establishment of biogas plants across multiple states. It will have technical sessions on sustainable manure management models which convert dairy waste into biogas, compressed biogas (CBG), and organic fertilizers. During the workshop, experts from National Dairy Development Board (NDDB), industry, and global organizations will discuss ways to expand circular dairy practices, explore financing options, carbon credit opportunities, and waste-to-energy solutions. It will also highlight the role of advanced technology in making dairy farming more efficient.

**CB/PALLAVI/0352**

**Delhi Assembly**

Delhi Assembly will today resume discussion on CAG report on the Performance Audit on Public Health Infrastructure and Management of Health services' relating to the period of AAP led Delhi government. The

report had been tabled by Delhi Chief Minister Rekha Gupta in the Assembly on 28th of February. The report covering the period from 2016-17 to 2021-22, has highlighted underutilization of funds during the COVID period, delays in project execution, and a shortage of drugs and staff in city hospitals. The report also revealed that the previous government utilized around 543 crore rupees out of nearly 788 crore received from the Centre during the COVID period.

**MUMBAI-SEBI**

A special Anti-Corruption court in Mumbai has ordered the registration of a First Information Report (FIR) against senior officials of the Securities and Exchange Board of India (SEBI), including former SEBI Chairperson Madhabi Puri Buch, in a case related to alleged stock market fraud and regulatory violations. The order was issued by Special Judge SE Bangar following a petition filed by Thane-based journalist Sapan Shrivastava. The Court further stated that it would monitor the probe and also directed the concerned authorities to submit a status report on the case The complaint accuses SEBI officials of facilitating market manipulation and enabling corporate fraud by allowing the listing of a company that did not meet the prescribed norms. The petitioner claims that SEBI's failure to fulfil its statutory duty led to financial fraud, insider trading, and the misappropriation of public funds after the listing. Additionally, the Bombay Stock Exchange (BSE) has also been implicated in the allegations. In light of the developments, SEBI issued a clarification, stating that the officials against whom the FIR was ordered, including former Chairperson Madhabi Puri Buch, three current Whole-Time Members of SEBI, and two BSE officials, were not holding their respective positions at the relevant time. The court allowed the application without issuing any notice or granting SEBI the opportunity to present the facts on record. The clarification further noted that SEBI would be initiating appropriate legal steps to challenge this order and remains committed to ensuring regulatory compliance in all matters.

## NHRC-MEA PROGRAMME

National Human Rights Commission (NHRC) in partnership with the Ministry of External Affairs will organise Indian Technical and Economic Cooperation (ITEC) Executive Capacity Building Programme on human rights in New Delhi. This six day programme for senior-level functionaries of the National Human Rights Institutions (NHRIs) of Global South will commence tomorrow. The programme aims to provide insights into various dimensions of human rights, international perspectives and share the NHRC experience to enhance awareness among participants of various NHRIs. It seeks to strengthen South-South cooperation, enhance collaboration and networking, and improve human rights protection mechanisms through comprehensive capacity building and experience sharing. The programme will be inaugurated by Chairperson of the NHRC Justice V. Ramasubramanian. Nearly 47 participants from the NHRIs of 14 countries of Global South are likely to attend this event. These countries include Madagascar, Uganda, Samoa, Timor Leste, DR Congo, Togo, Mali, Nigeria, Egypt, Tanzania, Mauritius, Burundi, Turkmenistan and Qatar. During this programme, the participants will engage in lectures and interactive sessions by eminent persons and practitioners in the field, cultural immersion and field visits.

## VICE PRESIDENT-KERALA VISIT

Vice President Jagdheep Dhankhar has said, Viksit Bharat is not a dream now, it is our objective and country's youth will play a critical role in it. He was delivering the fourth P. Parameswaran Memorial Lecture in Thiruvananthapuram organised by Bharatheeya Vicharakendram today. Mr Dhankhar said, everything that is happening in the country is making us proud globally. He added, Bharat is the only democracy in the world that is organised at the village level. The Vice President said, India is the fifth largest global economy at the moment, and is on the way to becoming the fourth largest global economy very soon. He said, along with enjoying freedom of expression, we should focus on dialogue and reception of ideas adding that ideological debates, brainstorming should dominate our discourse and not violence. After the event, the Vice President left to Hyderabad.

**REV INDIA POVERTY**

India has witnessed a considerable decrease in poverty over the last decade according to a new paper. The paper, published by **economists** Surjit S Bhalla and Karan Bhasin, analysed data from recently released household expenditure data for 2022-23 and 2023-24. Data from these surveys indicate a substantial decline in poverty levels in India. The paper claimed that extreme poverty in the country has dropped to negligible levels. The paper also stated that there is strong evidence that India has experienced a sharp reduction in inequality over the last twelve years from 2011-12 to 2023-24.